క్లుప్తంగా

బంక్‌ల్లో బిజీబిజీ



బంక్‌లో వేచి ఉన్న వాహనదారులు

ములకలపల్లి: ఎన్నికల వేళ పెట్రోల్ బంక్‌లు బిజీబిజీగా దర్శనమిస్తున్నాయి. బైక్‌ర్యాలీలు, ఆటోలు, కార్లలో బహిరంగ సభలకు ఓటర్ల తరలింపు నేపథ్యంలో ఆయిల్ కోసం భారీగా వాహనాలు బంక్‌లకు రావడంతో రద్దీగా ఉంటున్నాయి, ప్రచార ముగింపు రోజైన శనివారం ములకలపల్లిలో బీజేపీ బైక్‌ర్యాలీ ఉండడంతో పెట్రోల్ కోసం ద్విచక్ర వాహనాలు ఒకేసారి బంక్‌కు రావడంతో రద్దీగా కనిపిస్తున్న దృశ్యమిది.

చేపల తరలింపుపై వాగ్వాదం

అశ్వాపురం: మండల పరిధిలోని తుమ్మలచెరువులో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో పడుతున్న చేపలు స్థానికులకే విక్రయించాలని రైతులు, స్థానికులు డిమాండ్ చేశారు. శనివారం తుమ్మలచెరువు వద్ద సహకార సంఘం సభ్యులకు, స్థానికులకు చేపల విక్రయంపై వాగ్వాదం జరిగింది. చెరువులో పడుతున్న చేపలు స్థానికులకు తరలించకుండా ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై సురేష్ తుమ్మలచెరువు వద్దకు చేరకొని స్థానికులతో, సహకార సంఘం సభ్యులతో మాట్లాడారు. స్థానికులతో వివాదాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

వేంకటేశ్వర కల్యాణం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శనివారం ఘనంగా జరిపించారు. స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకం, అర్చనలు, గోత్రనామార్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. కల్యాణం అనంతరం భక్తులకు ఆలయంలో అన్నప్రసాదాలను అందజేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

దమ్మపేట: పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని అప్పారావుపేట గ్రామంలో శుక్రవారం రాత్రి, స్థానిక మండల నాయకుల సమక్షంలో పలు పార్టీలకు చెందిన 200 మంది, ఎమ్మెల్యే జారే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే జారే కాంగ్రెస్ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాత నాయకులతో కలసి కొత్తగా చేరినవారు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, కూకలకుంట రమేష్, బుద్దా రాజు తదితరులు పాల్గొన్నారు.

లింగయ్యను గెలిపించాలి

గుండాల: మానుకోట పార్లమెంట్ ఆదివాసీ ఏజెసీ అభ్యర్థి అయిన చందా లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చందా లింగయ్య గెలుపును కాంక్షిస్తూ శనివారం గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొడెం వెంకటేశ్వర్లు, పూనెం శ్రీనువాస్, వజ్జా ఎర్రయ్య, మోకాళ్ల కన్నయ్య, గోవింద నర్సింహారావు, సాంబయ్య, చింత వెంకటేశ్వర్లు, కల్తి సత్యం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

చర్లరూరల్: మండలంలోని సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలోని మారుమూల ఏజన్సీ గ్రామమైన వీరాపురం గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు, చక్కెర వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించుట కొరకు 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ కోసం సత్యనారాయణపురం పీహెచ్‌సీకి పంపించినట్లు సిబ్బంది తెలిపారు. చిన్నారులకు టీకాలు వేశారు. డీపీఎంఓ సత్యనారాయణ, హెచ్ఈఓ బాబూరావు, పార్వతి, సమ్మక్క, గంగమ్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని నిరుపేద బ్రహ్మణులకు నిత్యవసరాలను వితరణగా శనివారం అందజేశారు. గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, రామాయణ పారాయణ సేవా సమితి (అమెరికా) వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీసత్యసాయి మందిరంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఆర్‌కే.రామారావు, డీవీ.శంకరరావు, తుమ్మా చంద్రశేఖర్, కొవ్వూరు సంతోష్, పామరాజు తిరుమలరావు, చిట్టే లలిత, రామ లింగయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

దీనావస్థలో వేరుశనగ రైతులు

- క్వింటాకు రూ.1400 వరకు ధర తగ్గుదల
- పెట్టుబడి అధికం.. దిగుబడులు అంతంతే!
- సాగుదారుల్లో తీవ్ర ఆందోళన



వేరుశనగ కాయలను గ్రేడింగ్ చేస్తున్న రైతులు

అశ్వారావుపేటరూరల్: ఆరుగాలం శ్రమించి, లక్షలాధిరూపాయాలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వేరుశనగ పంట ఆశాజనకంగా లేదు. దీంతో భారీగా పెట్టుబడులు, ఆశలు పెట్టుకొని సాగు చేసిన చేతికందుతున్న తరుణంలో, క్వింటా ధర తగ్గిపోవడంతో కనీసం పెట్టిన పెట్టుబడులైనా దక్కుతాయా? లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అశ్వారావుపేట మండలంలోని అశ్వారావుపేట, వాగొడ్డుగూడెం, రామన్నగూడెం, వేదాంతపురం, నల్లబాడు, ఊట్లపల్లి, గంగారం, కొత్తగంగారం, పండువారిగూడెం, పండువారిగూడెం కాలనీ, మల్లాయిగూడెం, దబ్బతోగు, దబ్బతోగు కాలనీ, అనంతారం, గాండ్లగూడెం, నెమలిపేట, పెంచికలపాడు, వినాయకపురం, వినాయకపురం కాలనీ, నారాయణపురం, పాపిడిగూడెం, జమ్మిగూడెం, అచ్యుతాపురం, నారంవారిగూడెం, తిరుమలకుంటతోపాటు మరికొన్ని గ్రామాల్లోని భూములు రైతులు దాదాపు 3వేల నుంచి 4వేల ఎకరాల్లో వేరశనగ సాగు చేస్తున్నారు. గడిచిన రెండు నెలలుగా ఈ పంట చేతికందడంతో పొలాల్లో వేరుశెనగ మొక్కలను కూలీలతో పీకించి, యంత్రాలతో కాయలను వేరు వేసి సంచుల్లో నింపే పనుల్లో నిమగ్నం అయ్యారు. ఇప్పటికే 60 నుంచి 70శాతం పంట చేతికందడంతో రైతులు విక్రయాలు చేస్తున్నారు.

పెరిగిన పెట్టుబడి.. తగ్గిన దిగుబడి

వేరుశనగ పంటను సాగు చేసేందుకు ఏటా పెట్టుబడులు పెరిగిపోతుండగా, పెట్టుబడికి తగ్గట్లు పంట దిగుబడి రావడం లేదు ఈ పంటను సాగు చేసేందుకు ఒక ఎకరానికి కౌలు, దుక్కులు, డ్రిప్ పరికరాలు, కాయ తొలిచే యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, కోతలు, కూలీలు, రవాణఖర్చులు అంతా కలిపి సుమారు రూ.లక్షా 10వేల నుంచి రూ.లక్షా 20వేల దాకా అవుతోంది. ప్రతి ఏడాది కౌలు ధర పెరగడంతో పెట్టుబడి అధికమౌతుంది. ఇంత పెట్టుబడులు పెట్టినా ఆశించిన దిగుబడులు రావడం లేదు. రైతులకు ఆదాయం రావాలంటే ఎకరానికి 20 క్వింటాళ్లకుపైగానే దిగుబడి వస్తేనే గిట్టుబాటు అవుతుంది. కానీ ఎకరానికి కేవలం 14 నుంచి 15 క్వింటాళ్ల వరకే దిగుబడులే వస్తున్నట్లు సాగుదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

తగ్గిన క్వింటా ధర..

ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసాల్లో వేరుశనగ క్వింటా ధర అత్యధికంగా రూ.8000 వరకు ఉండగా, తాజాగా ఒక క్వింటాకు ఏకంగా రూ.1200 నుంచి రూ.1400 వరకు తగ్గిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌లో వేరుశనగ క్వింటా రూ. 6400 నుంచి రూ.6800 వరకు మాత్రమే ఉండటంతో పంట సాగు చేస్తున్న రైతులు పెట్టిన పెట్టుబడులు సైతం దక్కేలా కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. ఒకవైపు దిగుబడులు తగ్గడం, మరోవైపు క్వింటా ధర తగ్గడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అయితే వేరుశెనగ పంట ప్రస్తుతం రెండో పంట కావడంతో కాయ నాణ్యత ఉండటం లేదని, దీంతో క్వింటా ధర పడిపోతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

దిగుబడితోపాటు ధర తగ్గింది



అశ్వారావుపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామం వద్ద మూడు ఎకరాలు కౌలు తీసుకుని ఈ ఏడాది వేరుశనగ పంటను వేశాను. అన్ని రకాల సాగు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ దిగుబడి ఆశించిన స్థాయిలో రాలేదు. తగ్గిన దిగుబడికి తోడు క్వింటా ధర కూడా బాగా తగ్గిపోయింది. సాగు మొదలు పెట్టిన సమయంలో క్వింటా ధర రూ.8వేలకు పైనే ఉంది. తీరా పంట చేతికందే సమయంలో ధర పడిపోవడంతో పెట్టుబడి, సాగు ఖర్చులు సరిపోయే విధంగా ఉంది.

– సంకుల మంగరాజు, వేరుశనగ రైతు

పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరురూరల్: ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వర్తించాలని మణుగూరు డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని హనుమాన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం, బూర్గంపాడు, ఆళ్లపల్లి,గుండాల మండలాల పోలీస్ అధికారులతో, సిబ్బంది డీఎస్పీ రవీందర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరగనుందని, శనివారం నుంచి 14వ తేదీ సాయంత్రం 6గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 800మందికి ఎన్నికల విధులను కేటాయించినట్లు వెల్లడించారు. ఎన్నికల విధులను ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతీ ఒక్క ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని సీఐలు ఎస్.సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, కరుణాకర్, ఎస్సైలు రాజేష్, ప్రసాద్, రాజేందర్, వెంకటప్పయ్య, తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హోర్డింగులు ఏర్పాటు

మణుగూరుటౌన్: ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో శనివారం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాల వద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో విఠల్‌రావ్‌నగర్ గర్ల్స్ స్కూల్ వద్ద, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో రాజుపేట ప్రైమరీ స్కూల్ కేంద్రం వద్ద ప్రత్యేక ఫ్లెక్సీలు ఉంచి 13న జరిగే ఓటు లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఫ్లెక్సీల ద్వారా విజ్ఞప్తి చేశారు.

సీపీఎం నుంచి ఇద్దరు సస్పెండ్

భద్రాచలంఅర్బన్: సీపీఎం నుంచి భీమవరపు వెంకటరెడ్డి, చోగొండి శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసినట్లు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో వెంకటరెడ్డి రాజీనామా లేఖను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి పార్టీ కార్యాలయానికి పంపినట్లు తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయనతో పాటు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

చండ్రుగొండ: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఎస్సై మాచినేని రవి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అందరూ ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. ప్రచార గడువు ముగిసిన కారణంగా ఎవరూ ప్రచారం చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. 13వ తేదీ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ ఉంటుందని గమనించి ప్రజలు ఈ గడువులోపే ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు.

23న తిరుకల్యాణం

భద్రాచలం: భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న యోగానంద లక్ష్మీ నృసింహస్వామి తిరుకళ్యాణోత్సవం ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్నట్లు ఈఓ ఎల్.రమాదేవి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 26 వరకు తిరుకల్యాణోత్సవాలు జరగనుండగా, 23న కళ్యాణం, 24 సాయంత్రం రథోత్సవాలు జరుగుతాయని వెల్లడించారు.

ఆర్థిక సాయం అందజేత

ములకలపల్లి: మృత్యువాడపడిన బాల్యమిత్రుని కుటుంబానికి మిత్రులు ఆర్థికసాయం అందజేశారు. ములకలపల్లి అంబేడ్కర్‌నగర్‌కు చెందిన కొట్టే శ్రీను ఇటీవల గ్రామశివారులోని వాగులో ప్రమాదవశాత్తూ మునిగి, చనిపోయాడు. కాగా బాల్యమిత్రులు స్పందించి, సమీకరించిన రూ.10 వేల నగదును శనివారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఘంటా రమేశ్, గొడ్ల రాజు, వంజరపు ఉమేశ్ ఉన్నారు.

బాధితుడికి పరామర్శ

దమ్మపేట: శస్త్ర చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు, మొద్దులగూడెం వాసి దొడ్డా శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొడ్డా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్ గెలుపునకు కృషి



అశ్వాపురం: భారజల కర్మాగారం ద్వారం వద్ద ప్రచారంలో కాంగ్రెస్, మిత్ర పక్షాల నాయకులు

భద్రాచలంటౌన్: పట్టణంలో బలరాం నాయక్ గెలుపును కోరుతూ శనివారం కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అలీం మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమిని గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్వాపురం: ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, మిత్ర పక్షాల నాయకులు శనివారం భారజల కర్మాగారం ప్రధాన ద్వారం వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉద్యోగులు, కార్మికులను కలిసి కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు, ఎన్నికల మేనిఫెస్టో వివరించి హస్తం గుర్తుపై ఓట్లు వేసి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో కాంగ్రెస్, మిత్ర పక్షాల నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు.

ఇండియా కూటమిని గెలిపించండి

గుండాల: మతోన్మాద పాసిస్టు బీజేపీతో పాటు మిత్రపక్షాల అభ్యర్థులను ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజాపంథ (మాస్‌లైన్) మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, శంకర్‌లు పిలుపునిచ్చారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మెజార్టీ హిందూ మతోన్మాదంతో సమీకరణ చేస్తుందని, అందరి ప్రజాస్వామిక హక్కులకు వ్యతిరేకమయిందన్నారు.

రాజ్యాంగాన్ని సైతం మోదీ ప్రభుత్వం రద్దు చేయపూనుకున్నదని అన్నారు. తెలంగాణలో జరుగనున్న ఎన్నికలలో బీజేపీని టార్గెట్‌గా చేసుకుని ప్రజాస్వామిక లౌకిక శక్తులు దానిని ఓడించాలని కోరారు. కార్యక్రమంలో పాయం వెంకన్న, జగన్, రాంబాబు, కృష్ణ, లక్ష్మయ్య, రాజు, కుమార్, మంగయ్య, పాపయ్య, మోహన్, ఆల్యా తదితరులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డి గెలుపునకు ప్రచారం



అశ్వారావుపేటరూరల్: ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట: మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. మండలంలోని అంకంపాలెం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు టీడీపీ, సీపీఎం, సీపీఐ నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ.. కరపత్రాలను పంపిణీ చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కాకా రమేష్, అన్నవరపు నాగేంద్ర, గుర్రం మల్లేష్, యాట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: సీపీఎం, సీపీఐ, టీడీపీ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, తుమ్మా రాంబాబు, సీపీఐ నాయకులు ఎస్‌డి.సలీం, గన్నిన రామకృష్ణ, సీపీఎం నాయకులు బి.చిరంజీవి, వూకే వీరాస్వామి పాల్గొన్నారు.

రాహుల్ ప్రధాని కావడం ఖాయం



భద్రాచలం: పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వెంకట్రావ్, పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్: దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుండడంతో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌తో కలిసి శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు తథ్యమని పేర్కొన్నారు. భద్రాచలం, పర్ణశాల రామాలయంను అన్ని హంగులతో తీర్చిదిద్దడంతో పాటు త్వరలోనే రామాలయం పాలకమండలి ఏర్పాటు చేస్తామన్నారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు జరిపి ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామపంచాయతీలు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఐదు పంచాయతీల విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టిందని వివరించారు. అలాగే ఏజన్సీ గిరిజనుల చిరాల కోరిక దుమ్ముగూడెం మండలంలోని ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ఏర్పాటు, మోడీ కుంట, పాలెం ప్రాజెక్టు ఆధునికీకరణకు కృషి చేసి జిల్లావ్యాప్తంగా మిగిలిన పోడు భూములకు పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో పాటు వాజేడులో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పరిమి శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్, రవిశంకర్, రామకృష్ణ, రవికుమార్, అడబాల వెంకటేశ్వరరావు, తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, సుధీర్ కుమార్, ప్రదీప్, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, వీరమాచినేని వినిల్, పూజారి సూరి, హుస్సేన్, మోహన్ రావు పాల్గొన్నారు.

చేరికలు..

భద్రాచలం: భద్రాచలం డివిజన్‌లో పలు పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. శనివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యల సమక్షంలో సీపీఎంకు చెందిన పలువురు పార్టీ కండువాలను కప్పుకున్నారు. సీపీఎం పార్టీ మాజీ పట్టణ కార్యదర్శి భీమవరపు వెంకట్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి, జిల్లా కేవీపీఎస్ సభ్యులు తంబళ్ళ కృష్ణార్జున రావు గారు, సభ్యులు తమరపల్లి చక్రపాణి గారు, వెక్కటి శ్రీనివాస్ రావులు చేరిన వారిలో ఉన్నారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వెంకట్రావ్, పొదెం వీరయ్యలు కోరారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి..



మణుగూరుటౌన్: నర్సులను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరుటౌన్: ఏరియాలోని కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు కరోనా సమయంతో పాటు ఆపత్కాలంలో నిస్పక్షపాతంగా సేవలందించిన నర్సుల సేవలు వెలకట్టలేనివని టీబీజీకేఎస్ ఇన్‌చార్జ్ నాగెల్లి వెంకట్ అన్నారు. శనివారం అంతర్జాతీయ నర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు కార్యక్రమం నిర్వహించి ఏరియా ఆస్పత్రిలోని నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను త్యాగాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో కూనవరం ఎంపీటీసీ చిన్నక్క, నాయకులు ఇజ్రాయిల్, పాండు, రంగయ్య, పద్దం శ్రీనివాస్, యర్రవు వినయ్, రేవన్, ఆస్పత్రి వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్న 25 మంది నర్సుల సేవను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్రా సారపాక అధ్యక్షుడు జయంత్ కుమార్ దాస్ మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సేవలు అందించడం నోబల్ వృత్తి అంటారని అభివర్ణించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొంత మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల బైక్‌ర్యాలీ



చండ్రుగొండ: బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

ములకలపల్లి: బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ములకలపల్లిలో శనివారం బైక్ ర్యాలీ చేశారు. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి తెలంగాణాతల్లి సెంటర్ మీదుగా, పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు కమలం గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు అనుమల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నెండ్యాల వెంకటఅప్పారావు, ప్రధాన కార్యదర్శి శనగపాటి సీతారాములు, గొడ్ల రాజు, మణికంఠ, సాయి, భానుతేజ, తోట వెంకటేశ్వర్లు, ఎర్రంశెట్టి శ్రీను, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: మండల కేంద్రం చండ్రుగొండలో శనివారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు భోగి కృష్ణ, కుమార్‌నాయక్, నల్లమోతు రఘుపతిరావు, రవిందర్‌రెడ్డి, జంగా సత్యనారాయణరెడ్డి, రాజేష్‌నాయక్, మోహన్‌నాయక్, గుగులోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సామూహిక రక్త పరీక్షలు



అశ్వారావుపేటరూరల్: రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

అశ్వారావుపేటరూరల్: మలేరియా ప్రభావిత గ్రామాల్లో శనివారం మలేరియా స్క్రీనింగ్ సర్వేలో భాగంగా సామూహిక రక్త పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వినాయకపురం పీహెచ్‌సీ పరిధిలోని మొద్దులమడ గ్రామంలో 372 మందికి, గుమ్మడవల్లి పీహెచ్‌సీ పరిధిలోగల వాగొడ్డుగూడెం 121 మందికి మలేరియా పరీక్షలు నిర్వహించగా.. మలేరియా జ్వరాలు నిర్ధారణ కాలేదని సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ రాందాస్, డాక్టర్ మధులిక ఆదేశాలతో ఈ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాల్లో హెచ్‌వీ దుర్గమ్మ, హెచ్ఎస్ శ్రీను, రవి, సత్యనారాయణ, గోపాల్, ప్రసాద్, భాస్కర్, సతీష్, ఎంటీఎస్ విజయ్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



బూర్గంపాడు: నకిరిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ శ్రీలత

బూర్గంపాడు: గత వారం రోజులుగా మండలంలో విస్తృతంగా సాగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ముగిసింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు తమ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఏ రాజకీయపార్టీ కూడా భారీ ర్యాలీలు నిర్వహించకుండా ఇంటింటి ప్రచారంతోనే సరిపెట్టారు.

చర్లరూరల్: లోక్‌సభ ఎన్నికల ప్రచారం శనివారం చివరి రోజు కావడంతో మండలంలోని గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్‌యస్ అభ్యర్థి మాలోత్ కవిత విజయం కోసం బీఆర్‌యస్ శ్రేణులు, బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ గెలుపు కోసం బీజేపీ నాయకులు విస్తతంగా ప్రచారం చేశారు. చర్ల మండల బీఆర్‌యస్ పార్టీ అధ్యక్షుడు సోయం రాజారావు, కార్యదర్శి పోలిన లంకరాజు, దొడ్డి తాతారావు, ఎంపీపీ కోదండ రామయ్య, ముమ్మినేని అరవింద్, యస్డీ అజీజ్, కాకి అనిల్, సృజన్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పంజారాజు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీబీజీకేఎస్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ నాగెళ్ళి ప్రజలకు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఆయన కార్మిక వాడల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సమ్మక్క, నాయకులు ఇజ్రాయేల్, పాండురంగయ్య, ఝెర్రపు వినయ్‌కుమార్, పద్దం శ్రీనివాస్, సాయిచరణ్, నరేంద్ర, కార్తీక్, ఏడుకొండలు, నాగేశ్వరరావు, శ్రీహరి, పవన్ కుమార్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.